ప్రతి పేదవాడికి పథకాలు అందాలనే జగనన్న సురక్ష: ఎమ్మెల్యే

జగనన్న సురక్షలో సర్టిఫికెట్లను ఉచితంగ అందిస్తున్నాము : మేయర్ శిరీష, కమిషనర్ హరిత

శెట్టిపల్లెను అన్ని విధాల అభివృద్ధి చేస్తాము : డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హతులు వుండి కూడా కొన్ని సర్టిఫికెట్లు లేవనే కారణంతో సంక్షేమ పలాలు అందుకోని వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజ లకు ఎంతో ఉపయోగకరంగా వుందని తిరుపతి శాసనస భ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తిరుపతి నగరంలో శెట్టిపల్లి, ఇందిరామైదానం, ఫిష్ మార్కెట్ వెనుకగల సచివాలయాల వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన క్యాంపులలో సర్టిఫికెట్లను అందజేసే కార్యక్రమంలో తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్ర నారాయణ, తిరుపతి అర్బన్ తాసిల్దార్ వెంకటరమణాలు హాజరై సర్టీపికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మాట ్లాడుతూ ఇప్పటివరకు రెండు లక్షల ముప్పై ఐదు వేల కోట్ల రూపాయలను ప్రజా పథకాల ద్వారా అర్హులైన పేద ప్రజలకు అంది ంచిన జగన్మోహన్ రెడ్డి, ప్రపం చంలోనే పేదవాళ్ల కోసం ఇంతగా ఖర్చుపెట్టిన నాయకుడు వేరెవరు లేరనేలా చరిత్ర సృష్టించబడ్డారని భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. జగనన్న పేదవాళ్లకు చేసిన మేళ్లకు ఋణం తీర్చుకోవల్సిన బాధ్యత మీపై ఉన్నదని ప్రజలను ఉద్దేశించి భూమన విజ్ఞప్తి చేశారు. తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి తన పాద యాత్రలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవార్చాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారని, ఇప్పటికే అనేక పథకాల ద్వారా ప్రజలకు చేరువయ్యారని, ఎవరైనా నిజమైన పేదవాడు ప్రభుత్వ పథకాలు అందుకో కుండా ఉండకూడదనే ఉద్దేస్తుందో జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించడం జరిగింద న్నారు. శెట్టిపల్లి భూముల సమస్యకు అతి త్వరలో పూర్తిస్థాయి పరిష్కారం లభించనుందని, శెట్టిపల్లి గ్రామస్తులు అనేక సంవత్సరాలుగా నీటి సమస్య పట్ల పీడించబడుతున్నారని తెలుపుతూ తిరుపతి ఎమ్మెల్యే భూమన సహకారంతో తెలుగు గంగ నీరును శెట్టిపల్లి గ్రామానికి అందించే ప్రక్రియలో ముందుకెళ్తున్నామన్నారు. శెట్టిపల్లి యొక్క భూముల సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్ దృష్టికి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే ఆ సమస్యను పరిష్కరిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కార్పొరేటర్లు శ్రావణి, దూదికు మారి, మునిరామిరెడ్డి, తిరుత్తణి శైలజ, ఆంజినేయులు, నరేంద్రనాథ్, కో ఆప్షన్ సభ్యులు రుద్రరాజు శ్రీదేవి, ఇమామ్ సాహేబ్, సూపర్డెంట్ రవి, డివిజన్ నాయకులు బాలిశెట్టి కిశోర్, మునిరామిరెడ్డి, దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, గీతా యాదవ్, రవి తదితరులు పాల్గొన్నారు.

భారతీయ చరిత్రను, సంస్కృతిని వక్రీకరిస్తున్న

మతోన్మాద శక్తుల ప్రయత్నాలను తిప్పికొట్టాలి

సీనియర్ పాత్రికేయుడు డి. సోమసుందర్ పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : వైవిధ్యమూ, బహుళత్వము, భిన్నత్వంతో, సుసం పన్నమైన భారతీయ చరిత్రను, సంస్కృ తిని వక్రీకరించేందుకు మతోన్మాద శక్తులు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని సీనియర్ పాత్రికేయుడు డి.సోమసుందర్ పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టుపార్టీ తిరుపతి జిల్లా జిల్లా స్థాయి కార్యకర్తల శిక్షణ తరగ తుల్లో మంగళవారం భారతీయ చరిత్ర సంస్కృతి అంశంపై సోమ సుందర్ మాట్లాడారు. వేలాది సంవత్స రాల చరిత్ర కలిగిన భారతీయ ఉపఖండంలో విభిన్న జాతుల భాషల, రంగుల ,సంస్కృతుల, ప్రజలు కలిసి మెలిసి జీవిస్తూ ఒక బలమైన ఉమ్మడి సంస్కృ తిని నిర్మించారని సోమ సుందర్ చెప్పారు ఒకరి నుండి మరొకరు ఇచ్చిపు చ్చుకున్న ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఇప్పటికీ సమాజంలో సజీవంగానే ఉన్నాయని ప్రజలను సమైక్యపరిచే ఆచారాలు కొనసాగు తాయని ప్రజల్ని విభజించేవి కనుమరుగవుతాయని అన్నారు. పదివేల సంవత్సరాల చరిత్ర కలిగిన భారతీయ సంస్కృతిని కుల మత భాష విభజన లతో దెబ్బతీసే ప్రయత్నం సాగుతుందని దాని ప్రతిబింబించాలని ఆయన కోరారు. జీవనస్థితిగతుల నుండి సంస్కృతి ఆవిర్భవించిందని వ్యవసాయ నాగరికత స్థిరపడే క్రమంలోనే భారతీయ సంస్కృతి రూపొందిందని సంఘటిత మతాలు ఆవిర్భవించక ముందే ఆదిమ ఆరా ధన పద్ధతులు బలంగా ఉన్నాయని వాటినే ఆధునిక మతాలు కొనసాగి స్తున్నాయని, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టే కుతంత్రాలను సాగనీయరాదని అన్నారు . సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవిఎస్ఎన్ .మూర్తి భారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం అంశంపై బోధించారు.

శిక్షణ తరగతులలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ హరినాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు సిపిఐజిల్లా కార్యదర్శి పి.మురళి శిక్షణతరగతులు ప్రిన్సిపాల్గా జే.విశ్వనాథ్ , కేవై.రాజా వ్యవహరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిన్నం పెంచలయ్య పార్టీ విప్లవ గేయాలను ఆలపించారు.

హిందువుల గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానంద

విశాలాంధ్ర - రామచంద్రాపురం : భారతదేశం విలువలు హిందువుల గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానందని చిత్తూరు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు హరినాథరెడ్డి అన్నా రు. మంగళవారం మండల కేంద్రంలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం విలువలు,సంస్కృతీ సంప్రయదయాలు, హిందువుల ఆచారాలు, హిందువుల మతం గొప్పదనాన్ని ప్రపంచం నలు దిక్కుల ప్రచారం చేసిన గొప్ప మహెూన్నత వ్యక్తి వివేకానంద స్వామి యని,యువతకు స్ఫూర్తి ప్రదాతని కొని యాడారు. ఈ కార్యక్రమం లో చంద్రగిరి బీజేపీ సీనియర్ నాయకులు వెంకటముని,,తిరుపతి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు గోపినాథ్ రెడ్డి చంద్రగిరి మండలం బీజేపీ ప్రధానకార్యదర్శి నరేష్ కుమార్ పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి ఆచరణీయం: బీజేపీ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: విప్లవ వీరులు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి ఆచరణీయమని బీజేపీ రాష్ట్ర అధికార మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గం కన్వీనరు కోలా ఆనంద్ అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని పాతబస్టాండు వద్ద అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు హాజరైన కోలా ఆనంద్ మాట్లాడుతూ... బ్రిటీషు సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన నాయకుడు అల్లూరి సీతారామరాజు అన్నారు. శత్రువుల గుండెల్లో దూసుకుపోయిన బాణం అల్లూరి అన్నారు. అతిచిన్న వయసులోనే విప్లవ భావజాలను, దేశభక్తిని పునికిపుచ్చుకొని భారత స్వాతంత్ర్యోద్యమములో బ్రిటీషు సైన్యాన్ని ముప్పతి ప్పలు పెట్టారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి కండ్రిగ ఉమా, రాష్ట్ర మహిళమోర్చా సభ్యురాలు ఛాగణం శైలజ, ఉమాసింగ్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు మద్దు వాసుయాదవ్, పుణ్యం ఢిల్లీ కుమార్, బొక్కసం కిరణ్ మణి, కొండేటి గోపాల్, కుప్ప ప్రసాద్, వేదం కృష్ణయ్య, బాల గురవయ్య, రమేష్ యాదవ్, ప్రతాప్, సుధాకర్, మోహన్, యువమోర్చా భరత్ నాయుడు, హరీష్, మణి, వెంకట సుబ్బయ్య, పాండు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఒక్కటైన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - చిట్టమూరు: మండల పరిధిలోని మల్లాం గ్రామంలోగల సచివాలయ ఆవరణంలో మంగళవారం మండల తాసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్ర మంలో మల్లాం గ్రామ వైసిపి నాయకులు అంతా ఈ సభకు హాజరు కావడంతో సభకు విచ్చేసిన వైసిపి నాయకులు,కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమం గురించి మండల తాసిల్దార్ విజయ లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి కావలసిన అన్ని రకాల సర్టిఫికెట్లు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆయా గ్రామ సచివాలయం వద్ద ఉచితంగా అందచే యడం జరుగుతుందని అంతేకాకుండా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ధి పొందని అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ పరంగా చేయూతను ఇవ్వాలన్న దురసంకల్పంతో అర్హులను గుర్తించ డం జరుగుతుందని ప్రతి వాలంటీరు వారికి కేటాయించిన 50 కుటుంబాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గురించి వివరించాలని ఇది ప్రభుత్వ లక్ష్యమని తాసిల్దార్ తెలిపారు.అనంతరం మల్లాం%శీ% సీనియర్ వైసీపీ నాయకులు వ్యవసాయ సలహా మండలి సభ్యులు దువ్వూరు శేషురెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 4 సంవత్సరాలు పూర్తి చేసుకుని 5వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా ఇప్పటివరకు పేద మధ్యతరగతి ప్రజలకు ఎన్నో బహుత్ర కార్యక్రమాలు చేసి మహిళలు చేత మన్ననలు పొందుతున్నారని ఏ కార్యక్రమం చేపట్టిన కుటుంబానికి అండగా ఉండి స్త్రీని గుర్తించి మహిళల ద్వారా ఆ కుటుంబానికి మేలు జరిగే విధంగా మహిళలకు ప్రభుత్వ పథకాలు అందించడం జరుగుతుందని సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వాలంటరీ వ్యవస్థ ప్రతి గ్రామంలో ప్రజలకు ఎంతో చేరువై సమస్యలు తక్షణం పరిష్కారం చేయడమే కాకుండా రైతు భరోసా కేంద్రాల వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని రానున్నది కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని శేషురెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పలుశాఖల మండల స్థాయి అధికా రులు ,జిల్లా వైసీపీ స్టేట్ యూనియన్ నాయకులు చెన్నారెడ్డి బాబురెడ్డి,తిరుమలరెడ్డి,మాజీ జడ్పిటిసి వంకా రమణయ్య,సర్పంచ్ పోలయ్య, ఎంపీటీసీలు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

ముఖ్యమంత్రి జగనన్నకు ఈమెయిల్ చేద్దాం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి జిల్లాలోని రాష్ట్రప్రభుత్వ, యూనివర్సిటీ,ప్రభుత్వ కాలేజీలు, హాస్పిటల్,తిరుమల తిరుపతి దేవస్థానం,సొసైటీలు,కార్పొరేషన్లు తదితర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ కోసం రేపు రాష్ట్రవ్యాప్తంగా జరిగే ముఖ్యమంత్రి జగన న్నకి ఈమెయిల్ చేద్దాం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల తిరుపతి జిల్లా జేఏసీ చైర్మన్ గండికోట నాగ వెంకటేష్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.రేపు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉద్యోగులందరూ తప్పకుండా(Email id. splcs CMO @ ap.gov.in, cm@ap.gov.in)కు ప్రతి ఒక్క ఉద్యోగి ఇమెయిల్ కార్యక్రమం చేయాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదం

విశాలాంధ్ర -వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం చిన్నపాండూరు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ ద్విచక్ర వాహన దారుడు వలస కూలి ముఖేష్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా సమాచారం అందుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం సత్యవేడు ఏరియా ఆసుప త్రికి తరలించారు ఈ సందర్భంగా శ్రీ సిటీ ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నిత్యవసర సరు కులు తీసుకుని చిన్నపాండూరు నుండి వికేఆర్వి కాలనీ కి బైక్ బైక్ తన ఇంటికి వెళుతున్న జార?ండ్ రాష్ట్రానికి చెందిన ముఖేష్ అనే వలస కూలి ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో సంఘటనా స్థలంలోనే అక్కడికక్కడే మృతి చెందడం జరిగిందని లారీ ఢీకొనడం ఓ ఎత్తైతే మరోవైపు తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందడం గమనించవలసిన విషయమని ముఖేష్ తలకు హెల్మెట్ ధరించి ఉంటే గాయాలతో బతికి బట్టకట్టేవాడని హెల్మెట్ ధరించకపోవడం వల్లనే మృతి చెందాడని... జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు శ్రీ సిటీ డిఎస్పి మరియు సిఐ గారి ఆధ్వర్యంలో స్థానికంగా ప్రయాణ జాగ్రత్తలపై మరియు హెల్మెట్ ధారణ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని వాహనాల తనిఖీలు చేస్తున్నామని అయినా కొందరు నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం ప్రయాణాలు చేయడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం లేకపోతే శాశ్వత అంగవైకల్యాలు గా మారడం జరుగుతు ండడం బాధాకరమని తిరుపతి జిల్లా పోలీసు శాఖ తరపున ప్రతి ఒక్కరికి ప్రయాణ జాగ్రత్తలు పాటిం చాలనిముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు ధరించి ప్రయాణాలు సాగించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

రజికవృత్తిదారుల వాల్ పోస్టర్స్ విడుదల

విశాలాంధ్ర - తిరుపతి : అనంతపురంలో ఈనెల 21/7/2 023 తేదిన జరుగురాష్ట్ర సదస్సును జయ ప్రదం చేయండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకుల సమస్యలు పరిష్కారించాలని అనంతపురం నగరంలో జరుగుతున్న రాష్ట్ర సదస్సుకు రాష్ట్ర వ్యాప్తంగా రజికవృత్తిదారులు రజక సంఘాల నాయకులు సొసైటీ సభ్యులు యువత పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జే వి సత్యనారాయ ణగారు సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి చేతివృత్తి దారుల సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు.డి రామ చంద్రయ్య. యం.నారాయణబాబు. యస్. చంద్రయ్య. శివక్రిష్టా. రవి. తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన నల్లపురెడ్డి వినోద్‌రెడ్డి

విశాలాంధ్ర -కోట: చిత్తూరు జిల్లాలో నూతనంగా ప్రారంభించనున్న అమూల్ డైరీ కి భూమిపూజ కార్యక్ర మానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగ స్థానిక రాజకీయాల గురించి చర్చించుకున్నారు.

భూ సేకరణ ప్రక్రియ వేగవంతం చేయండి

-ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు శ్రీనివాసులు

విశాలాంధ్ర -తొట్టంబేడు: ఏపీఐఐసీ ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం గుమ్మ డిగుంట, గౌడమాల, పొయ్య మార్గంలో నిర్మించ తలపెట్టిన వంద అడుగుల క్లస్టర్ రహదారి కోసం భూ సేకరణ ప్రక్రియ వేగవ ంతం చేయాలని ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు శ్రీనివాసులు కోరారు. తొట్టంబేడు తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం ఆయన వీఆర్వోలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుమ్మడిగుంట, గౌడమాల, పొయ్య గ్రామాల పరిసరాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే కొన్ని పరిశ్రమలు ఏర్పాటు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. పరిశ్రమల అవసరాల రీత్యా రవాణా కోసం ఈ ప్రాంతంలో వంద అడుగుల క్లస్టర్ రహదారి నిర్మించాలని ఏపీఐఐసీ నిర్ణయించిందన్నారు. ఇందుకోసం రైతుల నుంచి భూమి సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం రైతులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరించాలని రెవిన్యూ సిబ్బందికి ఆయన సూచించారు. ఈ ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

నరసింగాపురం గ్రామపంచాయతీలో జోరుగా జగనన్న సురక్ష కార్యక్రమం

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం నరసిం గాపురం పంచాయతీలో మంగళవారం జోరుగా జగన న్న సురక్ష కార్యక్రమం తాసిల్దార్ శిరీష అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ శిరీష తెలిపారు. ఈ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు పాల్గొని తమ తమ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా వాటిని సంబంధిత అధికా రుల ద్వారా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ గడపగడపకు ప్రభుత్వం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించటం జరిగిందని అదే రీతిలో మిగి లిన సమస్యలను పరిష్కరించటం కోసం ప్రజలకు కావలసిన 11 సేవలను ఉచితంగా అందించడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమం నరశింగాపురం గ్రామంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో చంద్రగిరి జడ్పిటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కె. చెంచు రత్నం శెట్టి, ఎంపీటీసీ అశ్విని ప్రవీణ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు ఔరంగజేబు, చంద్రగిరి ఎస్సై వంశీధర్, వార్డు మెం బర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గూడూరు నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే పోరాటం

మాజీ ఏయంసి నల్లారెడ్డి

విశాలాంధ్ర -చిల్లకూరు: జగన్ అన్న సురక్ష పథకం సంబం ధించిన గ్రామ సభలు మంగళవారం బల్లవోలు , ఉడతావారి పాళెం గ్రామాల్లో సర్పంచ్‌లు దువ్వూరు మంజులమ్మ , పులి వజ్ర మ్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉడతావారిపాళెం సభలో మాజీ గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్య క్షులు నల్లారెడ్డి రమేష్‌బాబు రెడ్డి మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గం అభివృద్ధికి శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ రావు శాయశక్తులా రాజీ పడకు ండా పనిచేస్తున్నారని ప్రకటించారు. ప్రజలు పలు సమస్య లను యంయల్ఏ దృష్టికి తెచ్చారు. అయా శాఖల అధికారులతో సమావేశం లోనే మాట్లాడారు. సాధ్యమై నంత త్వరలో పరి ష్కారం చూపాలని సూచిం చారు. యంపిడివో నిర్మలదేవి, తహశీల్దార్ శ్రీనివా సులు, అన్నిశాఖలఅధికారులు,సచివాలయసిబ్బంది,వలంటీర్లు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



విశాలాంధ్ర - రామచంద్రాపురం : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు జగనన్న సురక్ష ద్వారా అందుతాయి : ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అర్హులై ఉండి ఏ ఒక్కరు లబ్ధి అందకుండా మిగిలి పోకూడదు అన్న ముఖ్య ఉద్దేశంతో జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ జగనన్న ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్న సురక్ష అని ఎంపీపీ ఏవి బ్రహ్మానంద రెడ్డి అన్నారు మంగళవారం మండల పరిధిలోని కట్టకింద వెంకటాపురం సచివాల య పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సేవలు ప్రభుత్వ పద కాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగులు వాలంటీర్లు ప్రజాప్రతినిధులు గృహ సారథుల ద్వారా ఎలాంటి రుసుము చెల్లించకుండా అర్హులకు ధృవపత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు అలాగే ఖరీఫ్ సీజన్ కావడంతో చాలా మంది కౌలు రైతులు సిసిఆర్సీ కార్డులు పొందారు ఈ క్యాంపులు బాగా ఉపయో గపడ తాయి అన్నారు వైద్య సేవలు కూడా జగనన్న సురక్ష క్యాంపులో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఢిల్లీ రాణి, వైస్ ఎంపీపీ కవిత, ఎంపీటీసీ సభ్యులు కొట్టే చంద్రశేఖర్ రెడ్డి,ఎంపీడీవో మహమ్మద్ రఫీ, తాసిల్దార్ చిన్న వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి స్రవంతి, ఏపీవో హంస వేణి, ఏపిఎం రాధమ్మ , తదితర ఆయా శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటిమోహన్‌రంగ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: కాపు సంఘం నేత వంగవీటి మోహన్ రంగ 76వ జయంతి వేడుకలు మంగళవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. శ్రీకాళ హస్తి పట్టణంలోని పెళ్లిమండపం వద్ద ఈ వేడుకలు జరిపారు. ఇందులో భాగంగా వంగవీటి మోహన్ రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా కాపు సంఘం నేతలు ప్రతిన చేశారు. శ్రీకాళహస్తిలో వంగవీటి మోహన్ రంగ విగ్ర హం ఏర్పాటు చేస్తామన్నారు. కాపులంతా ఏకతాటి పైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్, అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు, పూల కృష్ణమూర్తి, ఉప్పు క్రిష్ణయ్య, స్వర్ణమూర్తి, మందల బాలాజీ, ప్రభాకర్, బుల్లెట్ జయశ్యామ్, చింతామణి పాండు, ముగరాల గణేష్, కంతా ఉదయ్, పూడి రవికుమార్, నాగమల్లి రాజా, ముత్యాల వెంకటకృష్ణ, చక్రాల మురళి, యతిరా జులు, గరికపాటి రమేష్, గరికపాటి చంద్ర, బాలిశెట్టి నరసింహులు, చింతామణి యానాది, సూరా గారి రమేష్, లోకేష్ యాదవ్, గిరి ప్రసాద్ గౌడ్, పసల కుమారస్వామి, పుట్టం రాజా ముదిరాజ్, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బయోటెక్నాలజి విద్యార్థులకు ఎంజిఎం హాస్పిటల్స్ నందు అవగాహనా తరగతులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఆక్స్‌ఫర్డ్ డిగ్రీకాలేజీలో బయోటెక్నాలజీ చదువుతున్న ద్వితీ య, తృతీయ సంవత్సర విద్యార్థులకు ఎంజిఎం హాస్పిటల్స్ నందు మంగళవారం అవగాహన తరగ తులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంజిఎం హాస్పిటల్స్ డైరెక్టర్ మయూర్ మాట్లాడుతూ ఆక్స్‌ఫర్డ్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ మధుసూదనరెడ్డి కోరిక మేరకు విద్యార్థులకు బయోటెక్నాలజీ విద్యార్థులకు ఎంజిఎం హాస్పిటల్స్ నందు లేబరేటరీ, ఎక్సరే, సీటీ స్కాన్, ఇంకా హాస్పిటల్స్ నందు పలురకాల వైద్య సేవలు, పరికరాల గురించి హాస్పిటల్స్ సిబ్బంది విద్యార్థులకు వివరంగా తెలియచేశారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతోపాటు ఆక్స్ఫర్డ్ డిగ్రీ కాలేజీ అధ్యాపక బృందం కూడా పాల్గొన్నారు. విద్యార్థులకు, సిబ్బందికి దగ్గరుండి పర్యవేక్షించిన ఎంజిఎం యాజమాన్యానికి ఆక్స్ఫర్డ్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ మధుసూదనరెడ్డి ధన్యవాదములు తెలియజేశారు.

ఇనగలూరులో విజయవంతంగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మండలంలోని ఇనగలూరు గ్రామ సచివాలయంలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ పథకంలో భాగంగా 708 మంది దరఖాస్తుదారులకి 11 రకముల ధృవీకరణ పత్రాలను ఎటువంటి రుసుము వసూలు చేయకనే ఉచితంగా పంపిణీ చేసినట్ల సచివాలయ అధికారులు తెలిపారు. ఆధార్ సేవలో మొబైల్- ఆధార్ లింకింగ్, కొత్త ఆధార్ కార్డులు, 5-7, 15-17 సంవత్సరాల వయసు గల వారికి బయోమెట్రిక్ అప్ డేషన్ సేవలు సుమారు 40 మందికి ఉచితం గా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి దరఖాస్తుదారులు భారీ సంఖ్యలో హాజరయ్యారని సచివాలయ ఉద్యోగులు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా గ్రామ సర్పంచ్ సి.నాగరాజారెడ్డి వ్యవహచారు. ఈ కార్యక్ర మంలో వైసీపీ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితోపాటు మండల తహసిల్దారు ఎస్.ద్వారకానాథ రెడ్డి, ఇంచార్జి ఈ.ఓ.ఆర్.డి.శారదా దేవి, పంచాయితీ కార్యదర్శి గోపాల్, విఆర్ఓ ఎం.నల్లయ్య, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

రాజకీయంగా మాదిగలను గుర్తించాలి

ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ యాలపల్లి శ్రీనివాసులు



విశాలాంధ్ర - గూడూరు : రాజకీయంగా మాదిగలను గుర్తించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ యాలపల్లి శ్రీనివాసులు ఏపీ ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేశారు. మంగళ వారం స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం ఎదుట విలేకరులతో మాట్లాడారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణరాజు పిలుపుమేరకు ఈ నెల 26వ తేదీన గూడూరు పట్టణంలో డప్పు కళాకారులు, కార్యక ర్తలతో కలిసి రెండో పట్టణంలోని కోర్టు సెంటర్ నుండి ఒకటో పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వరకు భారీ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారు. ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం ఎస్సీ వర్గీకరణ పై అన్ని పార్టీలు స్పష్టత ఇవ్వాలని, ఎమ్మెల్యే, ఎంపీ సీట్ల కేటాయింపులో మాలలకు సమానంగా మాదిగలను కూడా గుర్తించి సీట్లు ఇవ్వాలన్నారు. తిరుపతి జిల్లాకు సంబంధించి గూడూరు నియోజకవర్గ, సూళ్లూరుపేట నియోజకవర్గం, తిరుపతి ఎంపీ సీట్లను మాదిగల కేటాయించాలన్నారు. ఏపీ ఎమ్మార్పీఎస్ డిమాండ్లు ఏ పార్టీ బలపరుస్తుందో ఆ పార్టీకే మా మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాలాంధ్ర - రేణిగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డికి రేణిగుంట విమానాశ్ర యంలో మంత్రులు ఎమ్మెల్యేలు అధికారులు ఘన స్వాగతం పలికారు. చిత్తూరు జిల్ల పర్యటన నిమిత్తం మంగళవారం ఆయన గన్నవరం నుండి రేణిగుంట విమానాశ్రయంకు ప్రత్యేక విమానంలో చేరుకు న్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డితో పాటు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సిదిరి అప్పలరాజు, రాష్ట్ర వైద్య శాఖ మంత్రి విడదల రజని విచ్చేశారు. ఆయ నకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి నారాయణ స్వామి, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామ చంద్రారెడ్డి, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ చక్రవర్తి, సిపాయి సుబ్రమణ్యం, తిరు పతి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జెసి డి.కె. బాలాజీ, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాక రరెడ్డి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, సూళ్లురు పేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, నేదురుమల్లి రాంకుమార్, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ సిరాజ్ భాషా, ఆర్డీవోలు రామారావు, కనక నరసరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూ దన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్ర రెడ్డి తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో బయల్దేరి వెళ్లారు. పర్యటన అనంతరం చిత్తూరు నుండి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి, మంత్రులు సాయంత్రం ప్రత్యేక విమా నంలో ఇక్కడ నుండి గన్నవరం విమానాశ్రయానికి తిరుగు ప్రయాణమయ్యారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

జగనన్నకి బంగారు రాఖీ కట్టిన శైలజ చరణ్ రెడ్డి

విశాలాంధ్ర - ఐరాల : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ రాయలసీమ రీజనల్ చైర్ పర్సన్ మరియు చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకరాలు శైలజా చరణ్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి బంగారం రాఖీని కట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనసున్న జగనన్నకు ఏమి ఇచ్చినా తక్కువే కాబట్టి మహిళా లోకం తరపున నుంచి బంగారం లాంటి మా జగనన్నకు సూచకగా బంగారం రాఖీ కట్టానని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం జగనన్న సురక్షతోనే సాధ్యం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- ప్రజా సమస్యలు జగనన్న సురక్ష పథకంతోనే సాధ్యమవుతుందని జెడ్పిటిసి మురళీధర్, ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులి చెర్ల మండలంలోని మంగళంపేట, కావేటిగారిపల్లె పంచాయతీలలో జగనన్న సురక్ష పథకం పై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలుపరిచారని అన్నారు. జగనన్న సురక్ష ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు పై వివరించారు రేషన్ కార్డు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం భూములకు సంబంధించిన ముటేషన్లు, ఆధార్ కార్డులో మార్పులు, చేర్పులు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తదితర సేవల గురించి వివరించారు. వాలంటీర్లు అధికారులు ప్రతి ఇంటిని సర్వే చేసి సమస్యలను గుర్తించి ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్, సర్పంచ్ మధు, సుజాత,ఎంపీడీవో సుగుణమ్మ ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగరాజ ప్రసాద్ ,సచివాలయాల కన్వీనర్ మురవత్ భాష,, వైసిపి నాయకులు రాయల్ మోహన్, గోవిందరెడ్డి,కేశవరెడ్డి ,రాజశేఖర్ రెడ్డి , రామ్మూర్తి రెడ్డి ,రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర - పుంగనూరు:- మన్యం వీరుడు స్వతంత్ర సమరయోధుడు బ్రిటీష్ గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను పట్టణంలోని గోకుల్ సర్కిల్ నందు క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆయన చిత్రపటానికి క్షత్రియ సంఘం సభ్యులు ఘనంగా నివాళులర్పించడం జరిగింది అనంతరం పేద బడుగు బలహీన వర్గాలకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. క్షత్రియ సంఘం కోశాధికారి సుబ్రమణ్యం రాజు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తేవడంలో అల్లూరి సీతారామరాజు ఎంతో కీలక పాత్ర పోషించి తమ ప్రాణాలను స్వతంత్ర పోరాటంలో వదలడం జరిగిందన్నారు. ఆనాడు మన్యం వీరుడుగా మాన్యంలో నివసించే వారికి అందరికీ అన్నదమ్ముడుగా ఉండి సమస్యలపై పోరాటం చేసే వారన్నారు అలాంటి మహోన్నత వ్యక్తి జన్మదినం జరుపుకోవడం చాలా గర్వంగా ఉందన్నారు. నేటి సమాజం భారతదేశ ఔన్నత్యం కోసం ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సంఘం నాయకులు చిన్న బాబు లక్ష్మణ్ రాజు పట్టాభి రామరాజు చంద్రశేఖర్ రాజు సతీష్ కుమార్ రాజు జ్యోతి రాజు ఈశ్వర్ రాజు మంజు సుబ్రహ్మణ్యం రామచంద్రారాజు వెంకటేష్ భార్గవ్ నారాయణరాజు జై కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలి వెళ్లిన మహిళలు

విశాలాంధ్ర-పలమనేరు : ఒకటవ వార్డు లోని ప్రజలు చిత్తూరులో జరిగే భారీ బహిరంగ సభ సందర్భంగా పలమనేరు పట్టణం నుండి ఒకటవ వార్డు కౌన్సిలర్ గుల్జార్ రహీం ఖాన్ ఆధ్వర్యంలో అమూల్ సంస్థను పునః ప్రారంభించడానికి వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సభకు బస్సులో మహిళలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలము లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం లో బాగంగా మండల పరిధిలో గల 81 చిన్న ఉప్పర పల్లి సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండల స్థాయి అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు దరఖాస్తు చేసుకున్న 425 సమస్యలైన కులం, ఆదాయ, ఫామిలీ, ఆదార్ కార్డు లాంటి 11 రకాలైన ధ్రువ పత్రాలను ఉచితం గా 412 ధ్రువ పత్రాలను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిద్దులమ్మ వైకాపా నాయకులు శీలం భాస్కర్ డిప్యూటీ తహశీల్దార్ ప్రకాష్ బాబు ఆర్.ఐ.శుభక్తుల్లా, గ్రామా కార్యదర్శి జయశంకర్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం: స్కంద పుష్కరిణీ సమీపంలో కుమార గిరిపై వెలసి ఉన్న వల్లీ, దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వేకువ జామును సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం వల్లీ, దేవ సేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామివారిని పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు ఆలయ అధ్యక్షుడు కేశవరెడ్డి తీర్థ ప్రసాదాలను పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు. కమిటీ సభ్యులు, భక్తులు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు సమావేశం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో పర్యవేక్షణ శాఖ లో గత కొంత కాలంగా వైద్యశాల లోరోగులకు అందుబాటులో ఉంటూ వారికి తగిన వైద్య సలహాలను ఇస్తూ తమ విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా పనిచేస్తున్న చిన్నప్ప మరియు రహిమ లు సోమల నుండి బదిలీ కావడంతో ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్లు ,సిబ్బంది కలసి వారి ని దుశ్శాలు వతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శివ ప్రతాప్ ,జయ సింహ ,విజయ లక్ష్మి సిబ్బంది గంగయ్య ,అమరనాథ్ జి. కుమార్ లు ఏ.ఎన్. ఎం.లు ఆశా కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

డైయిరీ ప్రారంభ సభలో చిత్తూరుకు సీఎం వరాలు

విశాలాంధ్ర -చిత్తూరు: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్తూరుకు వరాలు కురిపించారు. మంగళవారం చిత్తూరు సహకార విజయ డేయిరి ప్రాంగణంలో అమూల్ సంస్థ ఏర్పాటు చేయనున్న డేయిరికి ముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. అనంతరం పోలీస్ మైదానం వద్ద జరిగిన బహిరంగ సభలో చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ చిత్తూరు నగరంలో కాపు భవనాన్ని నిర్మించాలని. చిత్తూరు రూరల్ మండలం గుడిపాడు లో సీసీ రోడ్ల నిర్మాణానికి 32 కోట్లు మంజూరు చేయాలని. చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని, చిత్తూరు నగరపాలక సంస్థకు ప్రత్యేక నిధులు కేటాయించాలని, నగరంలోని లిల్లీ వంతెన నిర్మాణానికి, ప్రత్యేక నిధులు కేటాయించాలని, అలాగే సీఎం సి హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప చేయాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ చిత్తూరు నియోజవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని. ఎమ్మెల్యే శ్రీనివాసులు ప్రస్తావించిన పనులకు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు.

సీఎంని కలిసిన ఎమ్మెల్యే వెంకటే గౌడ

విశాలాంధ్ర-పలమనేరు : చిత్తూరు డైరీ పునరుద్ధరణలో భాగంగా మంగళవారం ఉదయం అమూల్ సంస్థకు భూమిపూజ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ వెంకటే గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా 300 బెడ్స్ కెపాసిటీతో అత్యాధునిక పరికరాలు అయినా సీఎం సి హాస్పిటల్ నిర్మాణ భూమి పూజకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే కలవడం జరిగింది.

ముఖ్యమంత్రికి కాణిపాకం శేషవస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేసిన ఎమ్మెల్యే బాబు

విశాలాంధ్ర - ఐరాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటన సందర్భంగా ముఖ్య మంత్రి వర్యులు కలిసి శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేసి, వేద పండితులచే ఆశీర్వచనాలు చేసిన పూతలపట్టు నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెస్ బాబు, దేవస్థానం చైర్మన్ ఏ మోహన్ రెడ్డి, ఈవో ఏ వెంకటేశు, సోమశేఖర్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

విజయ డైయిరీని అమూల్‌కి అప్పచెప్పడం ఎంతవరకు సమంజసం

విశాలాంధ్ర-కార్వేటినగరం :విజయ డైయిరీని అమూల్ కి అప్పచెప్పడం ఎంతవరకు సమంజసమని టిడిపి నాయకులు ప్రశ్నించరు. మంగళవారం కార్వేటినగరం రాష్ట్ర పాడి రైతులను గుజరాత్ సంస్థ అమూల్ అధీనంలోకి పంపిస్తునందుకు వైసీపీ ప్రభుత్వం ఎంత ముట్టిందని నిలదీశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, సీనియర్ నాయకులు వాసుదేవ రెడ్డి,నియోజకవర్గ బిసి సేల్ అధ్యక్షులు రవియాదవ్, రాష్ట్ర శాలి వాహన కార్యనిర్వహణ కార్యదర్శి దామోదరం, చిత్తూరు పార్లమెంట్ మైనార్టీ ఆర్గానైజింగ్ సెక్రటరీ సందని, మండల యువత అధ్యక్షులు మురళి, దేవారెడ్డి, రఘు పాల్గొన్నారు.

పౌర్ణమి వేడుకలో రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మినీ బైపాస్ రోడ్ లో కోనేరు వద్ద వెలిసిన శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు బడుగు బలహీన వర్గాల నేత ప్రముఖ వ్యాపారవేత్త నూతన రాజకీయ అధ్యాయానికి నాంది పలుకుతున్న బి రామచంద్ర యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకుని స్వామివారి కృపకు పాత్రులయి తీర్థ ప్రసాదాలు పొందడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి పౌర్ణమి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు స్వామివారిని దర్శించుకుని ఈ నెల 23న జరుగుతున్న ప్రజా గర్జన సభ విజయవంతము కావాలని కోరుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆర్సివై సభ్యులు సాంబమూర్తి హరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో ముఖ్య మంత్రికి ఘన స్వాగతం

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు జిల్లాలో ఒక రోజు పర్యటన నిమిత్తం మంగళవారం విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి కి చిత్తూరు మెసానికల్ గ్రౌండ్ నందు ఘన స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి తోపాటు ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి, రాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్ర సాంకేతిక మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సీదిరి అప్పలరాజులు ముఖ్యమంత్రి వెంట రాగా, చిత్తూరు మెసానికల్ గ్రౌండ్స్ నందు జిల్లా ఇంచార్జ్ మంత్రి రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్,రాజంపేట ఎంపి మరియు లోక్ సభ ప్యానల్ స్పీకర్ పి.వెంకటమిథున్ రెడ్డి, చిత్తూరు ఎంపి ఎన్. రెడ్డెప్ప, జెడ్పి చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎం ఎల్ సి భరత్, అనంతపురం డిఐజి అమ్మిరెడ్డి, జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, జిల్లా ఎస్పి వై.రిశాంత్ రెడ్డి, చిత్తూరు, పూతలపట్టు, చంద్రగిరి, తంబళ్లపల్లి ఎంఎల్ఏ లు ఆరణి శ్రీనివాసులు, ఎం.ఎస్.బాబు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ద్వారకానాథ రెడ్డి,చిత్తూరు నగర మేయర్ అముద, ఏపిఎస్ ఆర్టిసి వైస్ చైర్మన్ విజయా నంద రెడ్డి,రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, చిత్తూరు ఆర్ డి ఓ రేణుక,ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. అనంతరంమెసానికల్ గ్రౌండ్ నుండి ర్యాలీ గా గంగినేని చెరువు, గిరింపేట మీదు గా అమూల్ డెయిరీ భూమి పూజ, శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి వెళ్ళారు.

ఆనందరావు మృతికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు

విశాలాంధ్ర - చంద్రగిరి: తాడిపత్రి నగరంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఆనందరావు మృతికి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అంజలి ఘటించారు. ఆనందరావు మృత దేహాన్ని ఆయన స్వగ్రామమైన చంద్రగిరి మండలం కల్ రోడ్డుపల్లికి తీసుకు వచ్చారు. సమాచారం తెలుసుకున్న హర్షిత్ రెడ్డి ఆ గ్రామానికి చేరుకుని ఆనంద రావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.సిఐ ఆనందరావు మృతి బాధాకరం-పులివర్తి నాని. తాడిపత్రి పట్టణంలో సిఐగా విధులు నిర్వహిస్తూ ఆత్మహత్య చేసుకున్న చంద్రగిరి మండలం, కల్ రోడ్డు పల్లెకు చెందిన ఆనందరావు మృతి బాధాకరమని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. మంగళవారం సిఐ ఆనందరావు పార్థివదేహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. గ్రామంలో అందరికి చేదోడు వాదోడుగా ఉంటూ సహాయసహకారాలు అందించేవాడని అన్నారు. చెప్పారు.

విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: కార్పోరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు మంగళవారం తిరుపతి జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో పలు కార్పోరేట్ విద్యా సంస్థలు గుర్తింపు లేకుండా నడుస్తున్నాయన్నారు. కార్పోరేట్, ప్రైవేటు విద్యాసంస్థల వారు విద్యార్థుల నుంచి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభించడానికి ముందే యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం, స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, జిల్లా పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో మౌళిక సదుపాయలు మెరుగుపరచాలన్నారు. నాడు-నేడు పేరుతో పాఠశాలల్లో జరుగుతున్న పనులలో అవినీతి, అక్రమాలను అరికట్టాలన్నారు. విద్యా కానుక కిట్లు విద్యార్థులందరికీ పూర్తి స్థాయిలో అందించాలన్నారు. అమ్మఒడి పేరుతో ఇస్తున్న రూ.15 వేలు ఎటువంటి కోతలు లేకుండా విద్యార్థులందరికీ ఇవ్వాలన్నారు. పాఠశాలలను, టీచర్ పోస్టులను కుదించే 84, 85, 117 జీ.వో. లను రద్దు చేయాలని వారు డిమాండు చేశారు. 3,4,5 తరగతుల విలీన ప్రక్రియ నిలిపి వేయాలన్నారు. లేదంటే పీడీఎస్ యూ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీ ఎస్ యూ జిల్లా కార్యదర్శి జాకీర్, తిరుపతి సిటీ నాయకులు లోకేష్, శ్రీకాళహస్తి డివిజన్ నాయకులు ముబాషీర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర- సత్యవేడు:ప్రజా సమస్యలు సంతృప్తికర స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి చెప్పారు.మంగళవారం మండల పరిధిలోని దాసుకుప్పం,ఆంబాకం సచివాలయ పరిధిలో తహసిల్దారు షేక్ జరీనా,ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు రవి రెడ్డి,సంగీత కనకరాజ్,నాగమణి అధ్యక్షతన జగనన్న క్యాంపు నిర్వహించారు.ముఖ్య అతిథులుగా సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ ఏపీఎం బాలాజీ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అర్హులై ఉండి ఎవరు కూడా లబ్ధి పొందకుండా ఉండకూడదన్న ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి,ఎంపీటీసీలు సర వన,బాలయ్య,మండల పరిషత్ పరిపాలనాధికారి రమణ కుమార్, రెవిన్యూ డిటి రవిచంద్ర బాబు,వైయస్సార్ క్రాంతి పదం ఏపిఎం స్వర్ణలత,మండల వ్యవసాయ ఏవో మురళి,వీఆర్వోలు శేఖర్,సురేష్, పంచాయతీ సెక్రటరీలు రమణమూర్తి,మాధవి,పలువురు గ్రామ వాలంటీర్లు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సోమలలో ఘనంగా మన్యంవీరుడి జయంతి

విశాలాంధ్ర - సోమల : సోమల మండలంలోని శ్రీ కె. వి. ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు 126 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్రమంలో ప్రిన్సిపాల్ గంగాధర నాయుడు మాట్లాడుతూ మన దేశం స్వతంత్రం తెల్ల దొరలను ఎదిరించి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమం జరిపిన నాయకుడు అని తెలిపారు. విద్యార్థులు అందరూ ఆయన స్ఫూర్తితో మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ జయరాం, రవీంద్ర, సుధ, రవీంద్ర రెడ్డి, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

సదుంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - సదుం : సదుం మండలం సదుం సచివాలయం -2 పరిధిలో ఇవాళ జరిగిన జగనన్న సురక్ష క్యాంపు 04.07.2023 తేది, మంగళవారం నిర్వహించడం జరిగింది. అధికారుల సమాచారం మేరకు జగనన్న సురక్ష డోర్ టూ డోర్ సర్వేలో 493 కుటుంబాలు వివిధ సర్వీసులు కోసం రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. అందులో 343- సర్వీసులల్లో , 41 ఆధార్ కి మొబైల్ లింకేజి కోసం వచ్చాయి. మొత్తం 335 సర్టిఫికెట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ క్యాంపు క్యాంపులో పాల్గొన్న సదుం జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ ఉషారాణి జగనన్న సురక్ష స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, ప్రసాద్, పంచాయతీ సెక్రటరీ హసీనా, ఏం ఎల్ వో బావాజీ, సచివాలయ సిబ్బంది సచివాలయ కన్వినర్లు, గృహసారథులు వాలంటీర్స్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో భార్య భర్తలు మృతి

విశాలాంధ్ర- వెదురుకుప్పం:రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భార్య భర్తలు మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. స్థానికులు అందించిన కథనం మేరకు తిరుపతి లోని జీవకోనకు చెందిన పోటు గారి బాబు (52),అతని భార్య హేమలత (45) లు ఇద్దరు ద్విచక్రవాహనంపై కార్వేటినగరం నుంచి పచ్చికాపల్లం మీదుగా తిరుపతికి ప్రయాణం అయ్యారు.ఈ క్రమంలో మండలం లోని కార్వేటినగరం పచ్చికావల్లం ప్రధాన రహదారి మార్గమధ్యంలో కసవనూరు క్రాస్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.అప్పటికే పోటుగారి బాబు మృతిచెందారని చెప్పారు.మెరుగైన చికిత్స కోసం హేమలత ను తిరుపతికి తరలించారు.ఆమె కూడా మృతి చెందినట్లు వారి బంధువులు చెప్పారు.వీరు గతంలో చాలా కాలం క్రితం వెదురు కుప్పం మండలంలోని మొండివెంగణ పల్లిలో నివాసం ఉన్నట్లు చెప్పారు.అదే గ్రామానికి చెందిన పోటుగారి భాస్కర్ హాస్పిటల్‌కి తరలించే పనిలో సహాయక చర్యలు చేపట్టి మానవత్వం చాటుకున్నారు. మృతుడు బాబు టిటిడి దేవస్థానం లో ఉద్యోగిగా వున్నారు.వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య భర్తల మృతితో మొండివెంగణ పల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఓంటెల వారి పల్లె పాఠశాల తనిఖీ

విశాలాంధ్ర-కార్వేటినగరం :మండలంలోని ఓంటెల వారి పల్లె ప్రాథమిక పాఠశాలను మంగళ వారం మండల విద్య శాఖాధికారి మనోజ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల పాఠ్యశంలోని పదాలును చదవండి, రాయడం పై విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టార్లను పరిశీలించారు.

బంగారమ్మకు ప్రత్యేక అభిషేకాలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలతో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి భక్తులు దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కే ప్రసాద్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలి, కార్యదర్శి చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సదుం మండలంలో మోస్తరు వర్షం

విశాలాంధ్ర - సదుం : సదుం మండలంలో పలు ప్రాంతాల్లో మంగళవారం మధ్యాహ్నం నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. ఈ వర్షం రాకతో రైతులలో ఆనందం నెలకొంది. ఋతుపవనాల ప్రభావంతో గత కొద్ది రోజులుగా వాతావరణం చల్లబడింది. ఓ మోస్తరు వర్షాలు పడుతున్నాయి. వర్షాలు పడడం వలన రైతులు మోహంలో చిరునవ్వులు కనబడుతున్నాయి. కురుస్తున్న వర్షం వలన ఖరీఫ్ లో వేరుశెనగ పంటకు చాల ఉపయోగపడుతుంది.

గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలి: కలెక్టర్,ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి : గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల ను అరికట్టడానికి వివిధ ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా చేయుటలో కంకణ బద్ధులై పనిచేయాలని అమరావతి నుండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు తదితర అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సెబ్ అధికారులతో వర్చువల్ సమీక్ష నిర్వహించి గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరాదారుల మూల స్థానాలను గుర్తించి, ట్రాన్స్పోర్టర్లను, పెడ్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు చేపట్టాల్సిన రీహాబిలిటేషన్, డి - అడిక్షన్ కార్యాచరణపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.మంగళవారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు తదితర అధికారులతో కలిసి కలెక్టర్లు, ఎస్పీ లు సంబంధిత అధికా రులతో వర్చువల్ విధా నంలో సమీక్ష నిర్వహించి గం జాయి, మాదక ద్రవ్యాల సరఫరా దారుల మూల స్థానాలను గుర్తించి, ట్రాన్స్పోర్టర్లను, పెడ్లర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు చేపట్టాల్సిన రీహాబిలిటేషన్, డి - అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుపై సమీక్షించి పలు సూచనలు చేశారు.సమీక్ష అనంతరం కలెక్టర్, ఎస్పీ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు పూర్తిగా రూపుమాపేందుకు, వివిధ వర్గాలకు ఈ అంశంపై అవగాహన కల్పించి, వాటి నివారణకు, నిరోధానికి, డ్రగ్స్ డి- అడిక్షన్, బాధితులకు రిహాబి లిటేషన్ కల్పించేందుకు చేపట్టవలసిన అన్ని రకాల చర్యలు వివిధ శాఖలు సమన్వయంతో చేపట్టడానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయాల్సి ఉంటుందని, తొందరలోనే ఎన్ కార్డ్ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్ మెకానిజం) సమావేశం నిర్వహణ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సెబ్ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా

నిరుద్యోగుల్లారా పోరాడి ఉద్యోగాలు సాధించుకుందాం రండి

విశాలాంధ్ర - తిరుపతి : రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. ఏఐవైఎఫ్ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో నిరుద్యోగ యువత పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు యమ్.రామకృష్ణ కత్తి రవి తెలిపారు. గంధం నేని శివయ్య భవనంలో ధర్నా వాల్ పోస్టర్స్ విడుదల చేసారు. ఈ సందర్భగా ఆర్.బి.కె కేంద్రాల్లో ఖాళీగా ఉన్న యానిమల్ హస్బెండరీ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని . గ్రూప్ 1,2, పోస్టులు భర్తీ చేయాలని. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ద్వారా 50 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి చర్యలు తీసుకుని ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, ఎస్సై, కానిస్టేబుల్ రిలీఫ్ పరీక్షల్లో అర్హత పొందిన అభ్యర్థులకు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించాలని, అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ, మెటీరియల్ అందించాలనీ, ఉద్యోగాలు ఇవ్వలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి నిరుద్యోగ భృతి నెలకు 10వేలు ఇవ్వాలి కళాశాలలో విశ్వవిద్యాలయంలో అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి ప్రతి జిల్లాలో ప్రభుత్వ శిక్షణ కేంద్రాలు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చెయ్యాలి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఐ వై ఎఫ్ జన మాల గురవయ్య నాయకులు చలపతి తరుణ్ సూరి గోపి సురేష్ మహేష్ ..తదితరులు పాల్గొన్నారు.

కాదేది కబ్జాకు అనర్హం

- ఆక్రమణల్లో జగనన్న ఇంటి స్థలాలు
- స్పందనలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిన నాయుడుపేటకు చెందిన బాదితులు
- మాస్థలాన్ని మాకు ఇప్పించండి సారు ... అంటూ వేడుకోలు...

విశాలాంధ్ర- నాయుడుపేట : అగ్గిపుల్ల, కుక్కపిల్ల, సబ్బుబిళ్ళ ఇలా ఏదైనాకానీ కవితకు అనర్హం అని మహాకవి శ్రీశ్రీ ఏనాడో సెలవిచ్చి ఉన్నారు.ఆయన మాటలను తప్పుగా అర్థం చేసుకుని, నాయుడు పేట కు చెందిన కొందరు మహానుభావులు మట్టి, గ్రావెల్, ఇసుక వంటి ఖనిజ సంపదను అక్రమంగా దోచుకుని వెళ్తున్నారు.ఆర్థిక బలం ,రాజకీయ వలుకుబడి ఉన్న కొందరు స్వార్థపరులకు అధికారులు సైతం వత్తాసు పలుకుతుండడంతో అర్హత ఉన్న ప్రతి పేదవానికి ఇంటి స్థలం ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం మూడు లక్షల జగనన్న ఇంటి స్థలాలు పంపిణీ చేసిన విషయం తెలిసిందే.ఈనేపథ్యంలో నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో సుమారు 2000 మందికి బిరదవాడ వద్ద గల టిట్కో అపార్ట్మెంట్స్ వద్ద, శ్రీనివాసపురం వద్ద ఇంటి స్థలాలు పంపిణీ చేశారు. అర్హత ఉండి ఇంటిస్థలం వచ్చినప్పటికీ ఆర్థిక స్తోమత లేక వందలాది మంది నిరుపేదలు ఆ స్థలాల్లో ఇల్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారు.ఇదే అదునుగా భావించిన కొందరు స్వార్థపరులు రాజకీయ నాయకులు,అధికారుల అండతో ఖాళీగా ఉన్న స్థలాలను ఆక్రమించి భవంతులను నిర్మిస్తున్నారు.దీనితో ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టకోలేని నిరుపేదలు మండల స్థాయి అధికారులకు చెప్పుకున్నా న్యాయం జరగడం లేదు. దీనితో సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో ఆక్రమణలో ఉన్న తమ ఇంటి స్థలాన్ని ఇడిపించి తమకు అప్పగించి న్యాయం చేయాలని నాయుడుపేట పట్టణం లోని లోతివానిగుంట ప్రాంతానికి చెందిన అమాస రాజేశ్వరి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసి వేడుకుంది. ఈమెకు 2020 సంవత్సరంలో నాయుడుపేట పట్టణ సమీపంలోని బిరదవాడ వద్దగల టిట్కో అపార్ట్మెంట్ వద్ద జగనన్న కాలనీలో (ప్లాట్ నెంబర్ 164) ఇంటి స్థలానికి పట్టా ఇచ్చి ఉన్నారు. నిరుపేదలైన వారు ఇల్లు కట్టుకోలేని స్తోమత లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆ స్థలంపై కన్నేసిన నాయు డుపేట పట్టణంలోని బేరిపేటకు చెందిన వరప్రసాద్,హేమలతలు ఆ స్థలంలో ఇల్లు కడుతూ గోడలు నిర్మించి ఉన్నారు. విషయం తెలు సు కున్న రాజేశ్వరి తమ స్థలంలో ఇల్లు కట్టడాన్ని అడ్డుకోవడంతో అధికా రుల అండ, రాజకీయ బలం ఉన్న వారు తనపై దౌర్జన్యం చేసి తరిమి వేశారని రాజేశ్వరి ఆరోపిస్తుంది. దీనితో రాజేశ్వరి నాయుడుపేట మున్సిపల్ కమిషనర్, మండల తహసిల్దార్ లకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ తనకు న్యాయం చేయటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తుంది.ఈ నేపథ్యంలో ఆమె సోమవారం తిరుపతి కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేసింది. నిరుపేదలమైన తమకు న్యాయం చేసి ఇంటి స్థలం ఇప్పించాలని కోరింది. ఇకనైనా సంబంధిత అధికారులు నిరుపేదలైన రాజేశ్వరికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

సిఎంను కలిసిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర - నాయుడుపేట : చిత్తూరు జిల్లా పర్యటనకు సోమవారం వచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిను సూళ్లూరుపేట శాసనసభ్యులు,టిటిడి బోర్డు మెంబర్ కిలివేటి సంజీవయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజే శారు. ఆయన వెంట ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,శ్రీ చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వూరు బాల చంద్రా రెడ్డిలు ఉన్నారు.

కమిషనర్‌ను కలిసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మునిసిపల్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎం. వెంకటేశ్వర్లుని వైసీపీ పట్టణ కార్యదర్శి అన్నం మురళి, 6వ సచివాలయం కన్వీనర్ నిరూప్ కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డి, రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - గూడూరు : స్థానిక సంస్థల శాసనుండలి సభ్యులు మేరిగ మురళీధర్ మంగళవారం రేణిగుంట విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనవెంట పలువురు వైసీపీ నాయకులు ఉన్నారు.

తండ్రి, కొడుకులను పరామర్శించిన పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, కొత్త ఇల్లు గ్రామానికి చెందిన మేడసాని శ్రీని వాసులు నాయుడు అనారోగ్యంతో బాధప డుతున్న విషయం తెలుసు కున్న తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజ కవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయనను కలిసి పరామ ర్శించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన మేడసాని శ్రీనివాసులు కుమారుడు ప్రసాద్ చౌదరిని కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని పులివర్తి నానిఆకాంక్షించారు. తెదేపా నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్న సురక్ష'

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలో బుధవారం నుంచి ఈ నెల 28వ తేదీ వరకు 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.సురేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడానికి మండలంలో రెండు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. మొదటి బృందంలో తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డి, ఈవోపీఆర్ డీ తరుణాక్షరెడ్డి, సర్వేయరు మోహన్ కృష్ణ ఉంటారని... రెండవ బృందంలో తనతో పాటు పంచాయతీరాజ్ ఏఈ భార్గవ్ రామ్, ఏపీవో సుజాత ఉంటారని సురేష్‌బాబు తెలిపారు. సచివాలయాల వారీగా జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మండల ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు.

పోటుపాలెంలో జగనన్న సురక్ష

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సమీపంలోని పోటుపాలెం సచివాలయంలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గూడూరు శాసనసభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు హాజరయ్యారు. సచివాలయం పరిధిలోని అర్హులైన పలువురికి ఉచితంగా సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర ఛైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు బత్తిని విజయ్ కుమార్, జెసీఎస్ కన్వీనర్ రాఘవరెడ్డి, వైసీపీ పార్టీ నాయకులు ఫణీంద్ర రెడ్డి, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, మున్సిపల్ కమిషనర్, సచివాలయం సిబ్బంది, వాలంటీరీలు పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కోట : మండల పరిధిలోని వెంకన్నపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయులు షేక్ మహమ్మద్ రజ్వి ఆధ్వ ర్యంలో విద్యా ర్థినీ విద్యార్థులు పూర్వపు విద్యార్థులు అల్లూరి విగ్ర హానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భారతీయు లలో స్వాతంత్రకాంక్షను రగిలించిన మహావీరుడు అల్లూరి సీతారా మరాజుఅని అయన చేసిన సేవలు గురించి వివరించారు. ఈకార్య క్రమంలోఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరోగ్యమంటే అలుసా

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఏరియా ఆసుపత్రి అపరిశుభ్రత ఆహార నాణ్యత లోపంతో పేద ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేశారని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ ఛైర్ పర్సన్ శ్యామల ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె రోగులు ఇబ్బందులు పడుతున్నామని తెలిపిన గూడూరు ఏరియా ఆసుపత్రిలో వసతులు ఆహారం నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసుపత్రిలో టాయిలెట్లు అపరిశుభ్రంగా తలుపులు లేకుండా గర్భిణీ మహిళలు పరిస్థితి చాలా దారుణంగా ఉందన్నారు. ఆహారంలో సాంబారు, రసం రుచి నాసికరకంగా వేడి నీళ్ళకు సమానంగా ఉంటుందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. మరుగు దొడ్డి కాలువ కూడా ఓపెన్ లోనే దుర్గందంగా ఉందన్నారు. ఈ పరిస్థితులపై ఆసుపత్రి సూపర్ డెంట్ దృష్టికి తీసుకు వెళ్ళి వివరించామని ఆమె తెలిపారు. సంబంధిత సిబ్బందిని పిలిచి సరిచేయాలని సూపరిడెంట్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ మహిళా చైర్ పర్సన్ ధనమ్మ, గూడూరు డివిజన్ కార్యదర్శి నక్కా వెంకటరత్నం, మానవ హక్కుల పరిరక్షణసంస్థకమిటీ సభ్యులు ఆదిలక్ష్మిలు తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటిలో జీవనం

మా సమస్యను పట్టించుకొనే నాథుడే లేదు

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : పుత్తూరు మండలం కె బి ఆర్ పురం హరిజనవాడలో గత రెండు సంవత్సరాలుగా వర్షపు నీటిలో నివసిస్తున్నారు దళితవాడలో ఒక వీధిలో మురుగునీటి లో వంట చేస్తున్నామని మహిళలు ఆందోళన చెందారు మంగళవారం కురిసిన చిన్న పాటి వర్షానికి ఇంటిలోకి, ఇంటి చుట్టుపక్కల భారీగా వస్తే వర్షపు నీరు మురుగునీరు రావటంతో దుర్వాసన మధ్యనే జీవనం సాగిస్తున్నామని ఆ వీధిలోని కాపురం వున్నవాళ్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా అనారోగ్యానికి గురు అయ్యే పరిస్థితి ఏర్పడతాయి మండల ఎంపీడీవో అధికారులకు పంచాయతీ కార్యదర్శి అధికారులకు గతంలో పలుమార్లు విన్నవిం చుకున్న ఎలాంటి స్పందన లేదని వాపోయారు ఉన్నత స్థాయి జిల్లా శాఖ సంబంధించిన అధికారులు ఇప్పటికైనాపై అధికారులు, స్పం దించి డ్రైనేజీ మురికి నీళ్లను బయటకు పంపించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నాములేనిపక్షంలోపుత్తూరు ఎంపీడీవో కార్యాలయం ముందునిరసనకార్యక్రమంచేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హొటల్స్‌కు వర్చువల్ విధానంలో శంఖుస్థాపన

విశాలాంధ్ర - తిరుపతి : ఈనెల 9న ఒబెరాయ్ గ్రూపు ఆఫ్ హెూటల్స్ సంబంధించి కడప జిల్లా గండికోట నుండి వర్చువల్ విధానంలో తిరుపతి పట్టణంలోని ఏపీ టూరిజం శాఖ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ (పేరూరు - అలిపిరి రోడ్డు) దగ్గర సదరు హెూటల్ కు కేటాయించబడిన స్థలంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శిలా ఫలకం ఆవిష్కరించి శంఖు స్థాపన చేయనున్న నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు చేపడుతున్న ఏర్పాట్ల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి అధికారులతో సమీక్షిస్తూ కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ కలెక్టర్ ఛాంబర్ లో ఉదయం ఒబెరాయ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ వారి హెూటల్ తిరుపతి పట్టణంలో నిర్మించనున్న నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి గండికోట నుండి వర్చువల్ విధానంలో శిలా ఫలకం ఆవిష్కరించి శంకుస్థాపన చేయనున్నారని అని తెలుపుతూ పర్యాటక శాఖ వారు ఏపీ టూరిజం శాఖ ట్రాన్స్పోర్ట్ ఆఫీస్ (పేరూరు - అలిపిరి రోడ్డు) దగ్గర సదరు హెూటల్ కు కేటాయించిన ప్రాంతంలో పర్యాటక శాఖ వారు జర్మన్ షెడ్ తదితర ఏర్పాట్లు చేయాలని, ఏపీ ఎస్పీడీసీఎల్ వారు నిరంతర విద్యుత్తు ఏర్పాటుతో జనరేటర్ ఏర్పాటు చేయాలని, ఫైబర్ నెట్ కనెక్టివిటీ అంశాలు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి పర్యవేక్షించాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణలో ఎలాంటి ఆలసత్వం వహించరాదని ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కోదండ రామిరెడ్డి, పర్యాటకశాఖ ఆర్డి రమణ ప్రసాద్, పర్యాటక కార్పొరేషన్ డివియం గిరిధర్, జిల్లా టూరిజం అధికారి రూపేంద్ర నాథ్ రెడ్డి, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐదవ అంతస్తు నుండి పడి వలస కూలీ మృతి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండ లంలోని పుదిపట్ల గ్రామపంచాయతీలో ఇంటి నిర్మాణానికి బేల్దారి కూలీగా వచ్చిన బాలాజీ ఐదవ అంతస్తులో మంగళ వారం పనులు చేస్తుం డగా కాలు జారడంతో ప్రమాదం జరిగి ంది.ప్రమాదం జరిగిన వెంటనే బాలాజీని చికిత్స కోసం రూయా ఆసుపత్రికి తర లించారు.చికిత్స పొందుతూ బాలాజీ మృతి చెందడంతో మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.మృతుడు పొట్టి శ్రీరాములు జిల్లా ,కావలి మండలం ,రుద్రకోటకు చెందిన డి.బాలాజీ (41)గా పోలీసు లు గుర్తించారు.మృతుడి భార్య వెంకట రమణమ్మ తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి తిరుపతి రూరల్ ఎస్సై వినోద్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదకరంగా ఉన్న గోతులను పూడ్చండి

ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి. ఎన్.శివ డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలో ఎటుచూసిన ప్రధాన రోడ్లపై గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి పరీక్షించాల్సిన అధికారులు చూసి చూడనట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు నిత్యము ఉదయం సాయంత్రం స్కూల్ పిల్లలను స్కూటర్లపై తీసుకువెళ్లి మహిళలు చిన్నచిన్న ప్రమాదాలకు గురి అవుతున్నారు తక్షణమే కార్పొరేషన్ ఇంజనీరింగ్ అధికారులు స్పందించి నగరంలో గోతులను పూడ్చి వేసి ప్రమాదాలు నివారించాలని ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం వెంటనే న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలుచేయాలి

విశాలాంధ్ర - తిరుపతి : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రములోని న్యాయవాదుల సమస్యలు, న్యాయవాదుల పరిరక్షణ చట్టం అమలు, రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్ ఉన్నటువంటి అపరిష్కృత సమస్యల కొరకు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ చిత్తూరు జిల్లా ఆధ్వర్యంలో స్థానిక తిరుపతి కోర్టు సముదాయము ప్రాంగణంలో ఈ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ ధర్నా సందర్భంగా ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర క్రియాశీల సభ్యులు మరియు చిత్తూరు జిల్లా కార్యదర్శి అయిన న్యాయవాది షణ్ముగం యాదవ్ మాట్లాడుతూ న్యాయవాద పరిరక్షణ చట్టం ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రభుత్వం వెంటనే న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని అమలు పరచాలని, మరియు అపరిష్కృతంగా ఉన్న సమస్యలు యువ న్యాయవాదులకు "లా నేస్తం" ప్రతినెలా క్రమం తప్పకుండా విడుదల చేయాలని, న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ గ్రాంటుకు ఇవ్వవలసిన 75 కోట్ల రూపాయలు బకాయిని వెంటనే విడుదల చేయాలని, న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ ను 10 లక్షల రూపాయలకు పెంచాలని, న్యాయవాదులకు వెంటనే ఇంటి స్థలములు మంజూరు చేయాలని, చనిపోయిన న్యాయవాదుల కుటుంబాలకు ఇవ్వవలసిన పెండింగ్ మ్యాచింగ్ గ్రాంట్ బకాయిలు 30 కోట్ల రూపాయలు వెంటనే విడుదలచేసి న్యాయవాదుల కుటుంబాలను ఆదుకోవాలని, న్యాయవాదులకు పర్మినెంట్ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, 35 సం.లు నిండిన న్యాయవాదులకు కూడా వెల్ఫేర్ ఫండ్ కు అవకాశం కల్పించాలని, తిరుపతి కోర్టుకు కొత్త భవనములు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులో తీసుకుని రావాలని, కోర్టు ప్రాంగణం లో మంచి నీరు, పార్కింగ్ క్యాంటిన్, తదితర సదుపాయములు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో తిరుపతి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాసారపు మురళి, జిల్లా అధ్యక్షులు రాజమణిక్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు భాస్కరుడు, యోగనంద్, శేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉషాకిరణ్, నీలిమా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు రమణయ్య, ఆశా, రెహానా, దీప శ్రీ, నవీన్, భార్గవ , నరేష్ పాటిల్, నరసింహులు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

సురక్షలో ప్రమాద బాధితురాలకు వైయస్సార్ బీమా చెక్కు

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు మండలం అంబాకం గ్రామంలో నివసిస్తున్న ప్రమాద బాధిత కుటుంబ సభ్యురాలకు వైయస్సార్ ప్రమాద బీమా పథకంలో ఐదు లక్షల రూపాయలు సంబంధించిన చెక్కును మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి అందించారు.మంగళవారం అంబాకం గ్రామ సచివాలయ ప్రాంగణంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,సురుటుపల్లి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బాలాజీ రెడ్డి,వైఎస్ఆర్సిపి మండల నాయకులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు వైయస్సార్ ప్రమాద బీమా చెక్కును బాధితురాలు మునెమ్మకు అందించారు.రెండు నెలల క్రితం బాధితురాలు మునెమ్మ భర్త బాలకృష్ణయ్య అలిమేలు మంగాపురం గ్రామంలోని ఫారెస్ట్ అడవుల్లో పనిచేస్తుండగ పిడుగు పాటుకు గురై మృతి చెందారు.ఈ నేపథ్యంలో స్థానిక ప్రజాప్రతినిధులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దృష్టికి తీసుకెళ్లారు.దీంతో పాటు వైఎస్ఆర్ ప్రమాద బీమా పథకంలో కూడా బాలకృష్ణయ్య పేరు నమోదు కావడం,ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దీనిపై ప్రత్యేక చొరవ చూపడంతో ఎట్టకేలకు వైయస్సార్ ప్రమాద బీమాలో 5 లక్షల రూపాయలు మంజూరు అయింది.ఈ క్రమంలో దీనికి సంబంధించిన చెక్కును స్థానిక ప్రజా ప్రతినిధులు బాధితురాలు మునెమ్మకు అందిం చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత కనకరాజ్, ఎంపీటీసీ సరవన వ్యవసాయ మండల సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,గ్రామ సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్,రెవెన్యూ డిటి రవిచంద్రబాబు పంచాయతీ సెక్రటరీ మాధవి, వీఆర్వో సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందించడమే జగనన్న సురక్ష: చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు అర్హులై వుండి కూడా కొన్ని సర్టిఫికెట్లు లేవనే కారణంతో సంక్షేమ పలాలు అందుకోని వారి కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా వుందని చంద్రగిరి శాసనసభ్యులు డా"చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిఅన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం మంగళవారం చంద్రగిరి మండలం పనపా కం పంచాయతిలోని సచివాలయాలవద్ద ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్ర మంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, జట్పీటీసి యుగంధర్ రెడ్డి, యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి,హాజరై సర్టిఫికేట్లు అందచేశారు. ఈ సందర్భంగా హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న పేదవాళ్లకు చేసిన మేళ్లకు ఋణం తీర్చుకోవల్సిన బాధ్యత మీపై ఉన్నదన్నారు. రాష్ట్రంలోజగ"న్నన్న, చంద్రగిరి లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధికారంలోకి రావడానికి మీ యొక్క అందరి కృషి అవసరం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఇప్పటికే 98% వరకుపూర్తి చేశారని, అర్హత ఉండి కూడా ఏ పేదవాడు కూడా సంక్షేమ పథకాలు అందకుండా ఉండిపోకూడదనే ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందిం చడం జరిగిందన్నారు. ప్రజాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులను ఇంటింటికి, గడపగడ"పకు మన ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా మరింత చేరువు చేస్తూ దానిలో భాగంగానే పథకాలకు ఇంకా ఎవరైన అర్హత వున్నారా అనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్ర మానికి తీసుకొచ్చారని,అన్ని సర్టిఫికెట్లు ఉచితంగా అందించడం జరుగుతుందని హర్షిత్‌రెడ్డి తెలిపారు.జట్పీటీసి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలన్నిటిలో ఇంకా కూడా కొన్ని కారణాల వలన లబ్ధి పొందని వారు ఉన్నారని, వారికి అవసరమైన సర్టిఫికెట్లు కొన్ని లేకపోవడం ద్వారా సంక్షేమ ఫలాలు అందుకోలేక పోతున్నారనే విషయాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం 11 రకాల ముఖ్యమైన సర్టిఫికెట్లను అవసరమైన వారికి ఉచితంగా అందించేందుకే ఈ కార్యక్ర మం రూపొందించడం జరిగిందన్నారు. యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి పక్ష నాయకుడిగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చాలనే దృఢ నిశ్చయంతో ఉన్నారని, ఇప్పటికే అనేక పథకాల ద్వారా ప్రజలకు చేరువయ్యారని, ఎవరైనా నిజమైన పేదవాడు ప్రభుత్వ పథకాలు అందుకో కుండా ఉండకూడదనే ఉద్దేస్తుందో జగనన్న సురక్ష కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు.యపిడిఓ రమేష్ బాబు మాట్లాడుతూ తాము చదువే రోజుల్లో కుల,ఆథాయ తదితర సర్టిఫికేట్స్ కావాలంటే ప్రభుత్వ కార్యలయాలచుట్టు తిరెగేవాళ్ళమని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. మీవద్దగే వచ్చి సర్టిఫికేట్స్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ యంపిపి వెంకటరత్నం, మణియాదవ్, సీహెచ్ రెడ్డెప్ప, పానేటి చెంగ్రాయులు,కసాగోపాల్, నాగభూషణం,డిల్లీ శ్వర్,స"చి వాలయ కార్యదర్శిశిరీష,విఆర్వోశ్రీనివాసులు,సచివాలయసిబ్బందిరఘు,నాగదుర్గా,మాధవి,లావణ్య,సేతు మాధవి, ప్రియాంక, సుధరాణి,వాలంటీర్లు, పెద్దఎత్తున ప్రజల పాల్గొన్నారు.